క్లుప్తంగా

పేద విద్యార్థికి చేయూత


విద్యార్థికి ల్యాప్‌టాప్ అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్

పావగడ: తాలూకాలోని కెంచమ్మనహళ్లికి చెందిన నవీన్ అనే పేద విద్యార్థికి స్థానిక వేంకటేశ్వర విద్యా సంస్థల అధినేత హెచ్‌వీ కుమారస్వామి రూ. 50 వేలు విలువ చేసే ల్యాప్‌టాప్‌ను మంగళవారం ఉచితంగా అందించారు. దావణగెరె యూనివర్సిటీలో గణిత శాస్త్రంలో పీహెచ్‌డీ చేస్తున్న నవీన్‌కు తనవంతుగా ల్యాప్‌టాప్ అందజేశానని కుమారస్వామి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేష్ చేతుల మీదుగా ల్యాప్‌టాప్ అందజేశారు.

హౌసింగ్ ఏఈ బదిలీ

సోమందేపల్లి: మండల హౌసింగ్ ఏఈ నారాయణరెడ్డి బదిలీ అయ్యారు. సాధారణ బదిలీలో భాగంగా హిందూపురం రూరల్‌కు ఆయన బదిలీ కాగా ఆయన స్థానంలో రొద్దం ఏఈ మెయినుద్దీన్‌కు ఇక్కడ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. నూతన ఏఈ బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు.

జూదరుల అరెస్టు


స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు

మడకశిర: మండలంలోని దిగువ ఈచలెడ్డిలో మంగళవారం జూద కేంద్రంపై దాడి చేసి నలుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ లోకేష్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.10,060 నగదు, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

రొద్దం: మండల పరిధిలోని నారనాగేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాచూరు గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

భక్తిశ్రద్ధలతో గంజి ఉత్సవం


ఓం శక్తి ఆలయానికి గంజిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

హిందూపురం అర్బన్: కిరికెరలోని ఓం శక్తి ఆలయంలో మంగళవారం గంజి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం అక్కడికి సమీపంలోని వినాయకుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి మంగళవాయిద్యాల నడుమ గంజిని తీసుకొచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సడియప్పన్, మునిరాజు, లక్ష్మన్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం


రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

మడకశిర: పట్టణంలోని గాంధీబజార్‌లో ఓ దుకాణంపై మంగళవారం పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా దాడి చేశారు. ఈ దాడిలో దుకాణంలో నిల్వ ఉంచిన 12 క్వింటాళ్ల బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారం మేరకు దాడి చేసి దుకాణం యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ లోకేష్ తెలిపారు.

నేత కార్మికుడి ఆత్మహత్య

గోరంట్ల: స్థానిక చౌడేశ్వరీ కాలనీలో నివాసం ఉంటున్న నేత కార్మికుడు సత్యనారాయణ (56) అనే వ్యక్తి మంగళవారం మరువ ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఏఎస్‌ఐ ధనుంజయరెడ్డి వివరాల మేరకు.. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన సత్యనారాయణ 15 ఏళ్ల నుంచి కూలీ మగ్గం నేసుకొంటూ జీవనం సాగించేవారన్నారు. సత్యనారాయణకు నా అనేవారు కూడా ఎవరూలేరన్నారు. సత్యనారాయణ మద్యానికి బానిసై మగ్గం పనులు సైతం సరిగా నిర్వహించేవాడుకాదన్నారు. ఈ మధ్య కూలీ పనిసైతం దొరక్క పోవడంతో జీవితం మీద విరక్తి చెంది ఉరేసుకున్నాడన్నారు.

మురిసిన మువ్వన్నెల జెండా

హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లోనూ 77వ స్వాతంత్య్ర వేడుకలు వైభవంగా జరిగాయి. మంగళవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, స్కూళ్లు తదితర కార్యాలయాలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పలుచోట్ల త్రివర్ణ పతకాలతో ర్యాలీలు నిర్వహించారు. స్వాతంత్య్రం కోసం త్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తిని వక్తలు కొనియాడారు.


హిందూపురం: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక


పెనుకొండ: నగర పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ


మడకశిర: నగర పంచాయితీ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

పెనుకొండ: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వంశీకృష్ణభార్గవ్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ జాతీయ జెండా ఎగుర వేశారు. అనంతరం స్వాతంత్య్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పెనుకొండ మాజీ ఎమ్మెల్యే సానే చెన్నారెడ్డి కుమార్తె, మహిళా నాయకురాలు సానే ఉమారాణి జెండా ఎగురవేశారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కార్తీక్, మిట్టాంజనేయస్వామి దేవాలయం వద్ద దేశ నాయకుల స్మృతివనంలో రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోగాకు రామచంద్ర జెండా ఎగుర వేసి వందనం చేశారు. స్వాతంత్ర ఫలాలు అందరికీ అందాలని సీనియర్ సివిల్ జడ్జి శంకరరావు పేర్కొన్నారు. పట్టణంలోని కోర్టు ఆవరణంలో మంగళవారం న్యాయమూర్తి జాతీయ జెండా ఎగురవేశారు. ఏజీపీ భాస్కరరెడ్డి, ఏపీపీ నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గాంధీ కన్న కలలను నెరవేరుస్తున్నారని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాలు, ప్రభుత్వ జూనియర్, ఒకేషనల్ కళాశాలలు, బాలికోన్నత, బాలుర ఉన్నత పాఠశాలల్లో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే తిప్పేస్వామి పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మహనీయుల త్యాగాలను గుర్తు చేశారు.

సంబరంగా స్వాతంత్య్ర దినోత్సవం

అగళి/సోమందేపల్లి: అగళి , సోమందేపల్లి మండలాల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు పాఠశాలలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల దగ్గర ఆయా తహసీల్దార్, ఎంపీడీఓలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో స్వాతంత్య్రం కోసం మహనీయులు చేసిన త్యాగాలను వక్తలు గుర్తు చేశారు.

చిలమత్తూరు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ పురుషోత్తమరెడ్డి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యురాలు అనూష, ఎంపీపీలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీనివాసులు జెండా ఎగురవేశారు.

రొళ్ల: మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ఎమ్మార్సీ, గృహ నిర్మాణశాఖ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ కవిత జెండా ఎగురవేశారు. దొమ్మరహట్టి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలుర రెసిడెన్సియల్ పాఠశాల, రొళ్ల జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల్లో జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు, సింగిల్ విండో, కేజీబీవీలో సింగిల్ విండో అధ్యక్షుడు మోతిరాంనాయక్, తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ భాగ్యలక్ష్మీ, మురళి ప్రైవేట్ పాఠశాలలో మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

పెనుకొండ రూరల్: పెనుకొండ మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ శ్రీరాములు, సర్పంచ్ నాగరత్నమ్మ, ఎంపీపీ నిర్మల, స్కూల్ కమిటీ చైర్మన్ నజీర్, నాయకులు నారాయణస్వామి, రహమతుల్లా, బషీర్, సచివాలయ కన్వీనర్లు మహేంద్ర, బాబు తదితరులు పాల్గొన్నారు.

పావగడ: స్థానిక మహాత్మగాంధీ స్టేడియంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వరదరాజు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నీలకంఠాపురం ఉన్నత పాఠశాలలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

లేపాక్షి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వెంకటరత్నమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి జెండాను ఆవిష్కరించారు. అలాగే నవోదయ పాఠశాలతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలపై త్రివర్ణం రెపరెపలాడింది.

పరిగి:స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు సౌజన్యలక్ష్మీ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నరేంద్ర, ఎంపీడీఓ కార్యాలయం, వైకేపీ వద్ద ఎంపీపీ సవిత, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీరామప్ప, వైస్ ఎంపీపీలు వేదవతి, శకుంతలమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. ధనాపురంలో విద్యార్థులు 200 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. ఏపీఆర్ఎస్‌లో పేరెంట్స్ కమిటీ చైర్మన్ లావణ్య జాతీయ జెండా ఆవిష్కరించారు.

గోరంట్ల: మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీపీ ప్రమీల , జెడ్పీటీసీ సభ్యులు పాలే జయరాంనాయక్ , తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రంగనాయకులు జాతీయ జెండా ఎగురవేశారు.

అమరాపురం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్‌బాబు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న, వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో ఏపీఎం తిప్పన్న, ఏఈ.కార్యాలయంలో మంజునాథ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ.వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

గుడిబండ: ఎంపీడీఓ కార్యాలయం ముందు ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ భూతరాజు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగభూషణం, పోలీస్టేషన్‌లో ఎస్‌ఐ మునిప్రతాప్, ఏడీసీసీ బ్యాంకు వద్ద సింగల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

భారీ జెండాతో ప్రదర్శన

రొద్దం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ అనంతచారి, ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నాగస్వామి, పీఏసీఎస్ వద్ద చైర్మన్ లక్ష్మీనారాయణరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. రొద్దం గ్రామ సచివాయలం వద్ద సర్పంచ్ రూప, ఎంపీపీ చంద్రశేఖర్ జెండా ఆవిష్కరించారు. తురకలాపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేశారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

రొళ్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కెనరా బ్యాంక్ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యాజ్యోతి కింద స్కాలర్‌షిప్పులు అందజేశారు. ఉత్తమ మార్కులు పొందిన ఆరుగురు నిరుపేద విద్యార్థులకు రూ.22,500 అందించారు. కెనరా బ్యాంక్ మేనేజర్ నాగరాజు, నరసింహప్ప, శ్రీకాంత్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

పెనుకొండ: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం అధ్యాపకులు బోయ ఉమాశంకర్ పలువురు ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. ప్రిన్సిపాల్ బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: పీఈటీ క్లైమెంట్ హని జ్ఞాపకార్థం కుమారుడు శాంతి నరసింహా నీలకంఠాపురం ఉన్నత పాఠశాలలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి చేతుల మీదగా పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. ఆమిదాలగొంది పాఠశాలలో ఎంపీపీ కవిత, సర్పంచ్ గీత విద్యార్థిని శృతి తండ్రికి , రాళ్లపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థి దర్శన్‌కు నగదు బహుమతులను అందజేశారు.

పుస్తకాల పంపిణీ

హిందూపురం టౌన్: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొటిపి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

గోరంట్ల: మండల పరిధిలోని మల్లాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేద విద్యార్థులకు మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ బాలన్నగారిపల్లి పోతుల రామకృష్ణారెడ్డి 50 వేల విలువ చేసే 10 సైకిళ్లను వితరణ చేశారు. అలాగే పాఠశాలకు అవసరమైన మైక్రోస్కోప్‌ను అందజేశారు. కొత్తపల్లికి చెందిన వాసుదేవరెడ్డి 50 వేల విలువ చేసే 10 సైకిళ్లను విద్యార్థులకు అందజేశారు. మల్లాపల్లికి చెందిన చెట్ల మహమ్మద్ 15 వేల విలువ చేసే క్రికెట్ కిట్‌తో పాటు రూ.25 వేల విలువ చేసే మైక్‌సెట్‌ను పాఠశాలకు అందజేశారు.

‘పురం’లో పంద్రాగస్టు సందడి

హిందూపురం/హిందూపురంటౌన్/హిందూపురం అర్బన్: ఎందరో దేశభక్తుల పోరాట ఫలితంగానే మనకు స్వాతంత్య్రం సిద్ధించింది. వారి ప్రాణత్యాగాలకు వందనమని హిందూపురం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక బైపాస్‌రోడ్డులోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య దీపిక, వైఎస్సార్‌సీపీ నాయకులు వేణురెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

- పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మురళీమోహన్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.
- ముద్దిరెడ్డిపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో త్రోబాల్‌లో జాతీయ స్థాయికి ఎంపిక పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు పల్లవి, నవ్యశ్రీలను అభినందించి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.
- టీచర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు.
- లైఫ్‌వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- ప్రైవేటు ఎలక్ట్రీషన్స్, ప్లంబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
- సద్గురు యోగినారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు.
- ఫోర్‌వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం వద్ద జెండా వందనం చేసి అన్నదానం నిర్వహించారు.
- ఎస్‌డీజీఎస్ కళాశాలలో మున్సిపాలిటీ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగుల క్రికెట్ టోర్నీలో ప్లానింగ్, శానిటేషన్ కార్యదర్శుల జట్టు విజేతగా నిలిచింది. వెల్ఫేర్, అమినిటీస్ కార్యదర్శులు రన్నర్‌గా నిలిచారు. విజేతలకు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ ట్రోఫీ అందజేశారు.
- స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.
- న్యూకమర్షియల్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలోని 19, 23 వవార్డు, శ్రీకంఠపురం సరస్వతీ విద్యామందిరం తదతర చోట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ జెండా ఎగురవేశారు.
- ఇందిరాపార్కులో స్వాతంత్య్ర సమర యోధుడు కల్లూరు సుబ్బారావు విగ్రహానికి లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్టు కన్వీనర్ ఉదయ్ కుమార్, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి లోకేష్, ఎస్సీఎస్టీ అసోసియేషన్ నాయకులు రామకృష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సువర్ణ భారతీ కళాశాల విద్యార్థుల సహకారంతో 1000 అడుగుల భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు.
- పట్టణంలోని కోర్టు ఆవరణంలో జిల్లా జడ్జి శైలజ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. న్యాయమూర్తులు శైలజ, సుకుమార్, రాజ్యలక్ష్మీ జాతీయ జెండా ఆవిష్కరించారు.
- బిట్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ రమేష్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.
- చౌళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి జెండా ఎగురవేశారు. ఎంపీపీ రత్నమ్మ, సర్పంచ్ నంజప్ప, ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.


హిందూపురం: కోర్టు ఆవరణలో జెండాకు వందనం చేస్తున్న న్యాయమూర్తి శైలజ


రొళ్ల: రత్నగిరిలో త్రివర్ణ పతాకం దుస్తులతో దర్శనమిస్తున్న కొల్హాపురి మహాలక్ష్మీదేవి


హిందూపురం: 23వ వార్డులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ ఇంద్రజ


హిందూపురం: వాసవీక్లబ్ ఆధ్వర్యంలో 1000 అడుగుల జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం


పెనుకొండ: భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పోగాకు రామచంద్ర


అమరాపురం: మండల కేంద్రంలో జాతీయ జెండాతో ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు


పరిగి: పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో జెండా వందనం చేస్తున్న ఎస్‌ఐ నరేంద్ర, సిబ్బంది


హిందూపురంలో విద్యార్థుల ప్రదర్శన


పెనుకొండ: కోర్టు ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న న్యాయమూర్తి శంకరరావు


పెనుకొండ: సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్ కార్తీక్

యువకుడి బలవన్మరణం


మృతుడు ఉప్పర గంగరాజు

పరిగి: మండలంలోని బీచిగానిపల్లి పంచాయతీ పరిధిలోని గొల్లపల్లిలో మంగళవారం ఉప్పర గంగరాజు (30) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాలమేరకు.. గొల్లపల్లికి చెందిన ఉప్పర గంగరాజుకు సోమందేపల్లి మండలానికి చెందిన ఉప్పర నందినితో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రస్తుతం గంగరాజు కియా పరిశ్రమలో ఉపాధి పొందుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే మంగళవారం సాయంత్రం సమయంలో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఘనంగా క్రాంతివీర సంగోలి రాయన్న జయంతి

హిందూపురం టౌన్: స్వాతంత్య్ర సమరయోధుడు క్రాంతివీర సంగోలి రాయన్న జయంతి వేడుకలను తాలుకా కురుబ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలు జరుపుకున్నారు. కురుబ సంఘం నాయకులు మాట్లాడుతూ రాయన్న స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశభక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు కేవీ చలపతి, అంజాలప్ప, రామకృష్ణ, గంగాధరప్ప, అశ్వర్థప్ప, బాలకృష్ణ, పద్మ, పార్వతమ్మ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవకు అవార్డు


ప్రశంసాపత్రం అందుకుంటున్న హిందూపురం జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ రోహిల్ కుమార్


పరిగి ఏఎస్‌ఐ జయలత


అలీ గ్లోబల్ ట్రస్టు, పెనుకొండ

జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన అధికారులకు మంత్రి గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా అవార్డులు అందున్నారు.